కురవి: ఈర్యానాయక్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సత్యవతిరాథోడ్

మాజీ ఎంపీపీకి పరామర్శ

కురవి, నవంబర్ 21 : మండల మాజీ ఎంపీపీ గుగులోత్ పద్మావతి మామ, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవి తండ్రి ఈర్యానాయక్ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ గురువారం ఎలుకచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలోని రేగడితండాకు వెళ్లి మాజీ ఎంపీపీ, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈర్యానాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్పర్సన్ బిందు, కాంపల్లి సొసైటీ చైర్పర్సన్ శ్రీదేవి, ఆలయ మాజీ చైర్మన్ రాజూనాయక్, భోజ్యానాయక్, బోడ శ్రీను, నరహరి, నెహ్రూ, భద్రు, కిషన్నాయక్, సరియా పాల్గొన్నారు.

గదిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

డాటా ఎంట్రీకి ఏర్పాట్లు చేయాలి

కేసముద్రం : సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు. సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉదయశ్రీ, డీటీ ఎర్రయ్య, ఈవోపీఆర్డీ భరి ప్రసాద్ పాల్గొన్నారు.

సర్వే ఆన్లైన్కు శిక్షణ

డోర్నకల్, నవంబర్ 21 : సర్వే వివరాలు ఆన్లైన్ చేసేందుకు గార్ల, డోర్నకల్ మండల కంప్యూటర్ ఆపరేట్లకు గురువారం డోర్నకల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. జడ్పీ డిప్యూటీ సీఈవో నర్మద పాల్గొని వారికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఒక్కో ఆపరేటర్కు టార్గెట్ ప్రకారం రోజుకు 25 మాత్రమే ఆన్లైన్ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవోలు శ్రీనివాసరావు, మంగమ్మ, మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, ఎంపీవో మీర్జా మున్వర్భేగ్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి గ్రూపు-4 ఉద్యోగం

డోర్నకల్, నవంబర్ 21: డోర్నకల్ మండలం కొత్త దుబ్బతండా పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న గుడిబోయిన లోకేశ్ గ్రూపు-4 ఉద్యోగం సాధించారు. రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. కురవి మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన గుడిబోయిన లోకేశ్ పట్టుదలతో చదివి 2019 ఏప్రిల్ నెలలో పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం సాధించారు. ఓ వైపు ఉద్యోగం చేస్తూనే గ్రూపు-4 లక్ష్యంగా పెట్టుకొని చదివి కొలువు సాధించాడు. లోకేశ్ను డోర్నకల్ మండల పంచాయతీ కార్యదర్శులు రమణమూర్తి, వెంకటేశ్, అన్వర్, నరేశ్, సంపత్, సాయితేజ, నాగయ్య, కృష్ణ ప్రసాద్, సునీల్, నవీన్, సందీప్, కల్యాణ్ , గురుస్వామి, చంద్రయ్య అభినందించారు.

గుడిబోయిన లోకేశ్

ఓ ఉద్యోగి, మరో రెండు ఉద్యోగాలకు ఎంపిక

మహబూబాబాద్ రూరల్ : ఉద్యోగం చేస్తూనే మరో రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు నెల్లికుదురు మండలం మదనతుర్తి గ్రామానికి చెందిన పీ శ్రీనివాస్. చిన్నగూడూరు మండలం పగడిపల్లి గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. కష్టపడి చదివి ప్రభుత్వ జేఎల్ ఉద్యోగానికి, హాస్టల్ వార్డెన్ పోస్టుకు ఎంపికయ్యాడు. నిరంతరం కష్టపడుతూ ఉద్యోగాలు సాధించిన శ్రీనివాస్ను కుటుంబ సభ్యులు, సహచర ఉద్యోగులు, స్నేహితులు అభినందించారు.

పీ శ్రీనివాస్

తొర్రూరు పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సీతారాములు

పెద్దవంగర పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య

రాష్ట్రంలో రాక్షస పాలన

- అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదు
- బీఆర్ఎను విమర్శించడమే పని..
- ధర్నాను అడ్డుకుంటే రెట్టింపుస్థాయిలో నిర్వహిస్తాం
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలు

పెద్దవంగర/తొర్రూరు : రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తున్నదని, సీఎం రేవంత్రెడ్డితో సహా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలంతా బీఆర్ఎస్ నేతలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, రాష్ట్ర అభివృద్ధిపై వారికి సోయి లేకుండాపోయిందని బీఆర్ఎస్ తొర్రూరు, పెద్దవంగర మండలాల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, ఈదురు ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. తొర్రూరు, పెద్దవంగర పార్టీ కార్యాలయాల్లో గురువారం వారు ముఖ్యనాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గిరిజనులపై రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తున్నదని, శాంతియుతంగా జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని ముందస్తుగా అనుమతి కోరినా, చివరి దశలో నిరాకరించడం ప్రభుత్వ మొండివైఖరికి నిదర్శనమన్నారు. అధికారులు సైతం కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా ఉండే అధికారులపై మరికొద్ది రోజుల్లోనే తగిన చర్యలు ఉంటాయన్నారు. అధికారం ఏ ఒక్కరి సొత్తు కాదని, ప్రజా తీర్పుతోనే అది సాధ్యమని అధికారులు గ్రహించాలన్నారు. ధర్నాను అడ్డుకుంటనే రెట్టింపుస్థాయి ఉత్సాహంగా నిర్వహిస్తామన్నారు. గిరిజనుల భూములను లాక్కుంటే ఊరుకునేది లేదని.. ప్రభుత్వం వెనక్కి తగ్గే వరకు విశ్రమించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్, దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, తొర్రూరు మాజీ ఎంపీపీ చిన్న అంజయ్య, నాయకులు సునీల్రెడ్డి, సంజయ్, సుధీర్కుమార్, ప్రదీప్రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్రావు, వెంకట్రామయ్య, సమ్మయ్య, నాగరాజు, కాలూనాయక్, వెంకట్రెడ్డి, వెంకన్న, జనార్దన్రాజ్, శంకర్,భూపతి, పటేల్ నాయక్, భిక్షపతి, రవి పాల్గొన్నారు.

బయ్యారం: సమావేశంలో మాట్లాడుతున్న ఐలయ్య

అనుమతి నిరాకరణ సరికాదు

బయ్యారం : మహబూబాబాద్లో రైతు మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడం సరికాదని బీఆర్ఎస్ మండల నాయకుడు ఎనుగుల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... రైతాంగ సమస్యలపై జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న రైతుధర్నాకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్న నేపథ్యంలో అనుమతి ఇవ్వకపోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ సర్కారు మోసం చేస్తున్నదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం వారి అసమర్థతకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్నాయక్, నాయకులు జర్పుల శ్రీను, జగన్, వీరకాబాబు, యాకయ్య, దేవోజీ, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు యువకుల దుర్మరణం

ఆగి ఉన్న టిప్పర్ను ఢీకొని ప్రమాదం

కురవి, నవంబర్ 21 : శీతాకాలం.. పుట్టెడు చలి.. వణుకును తట్టుకుంటూ బైక్పై వెళ్తున్న ఇద్దరు యువకులను ఆగి ఉన్న టిప్పర్ మృత్యురూపంలో కబళించింది. అయ్యగారిపల్లి గ్రామ సమీపంలోని ఎన్హెచ్-365పై జరిగిన విషాద ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సూదనపల్లి గ్రామానికి చెందిన వల్లపు కుమారస్వామి (19), వెంపటి విశాల్(20) జిల్లా కేంద్రంలోని సినిమా థియేటర్లలో పార్ట్టైంగా పని చేస్తున్నారు. రోజూ మాదిరిగానే సెకండ్ షో పూర్తి కాగానే బైక్పై కురవి మీదుగా సూధనపల్లి గ్రామానికి వెళ్తున్నారు. అయ్యగారిపల్లి సమీపంలో గ్రీన్ఫీల్డ్ నేషనల్ హైవే రోడ్డు పనులకు మట్టితోలుతున్న టిప్పర్ టైరు పంక్చర్ కావడంతో సాయంత్రం పూట రోడ్డు పక్కన నిలిపివేశారు. బైక్పై వెళ్తున్న ఇద్దరు యువకులు ఆగి ఉన్న టిప్పర్ వెనకబాగాన ఢీకొట్టారు. అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న కురవి ఎస్సై ఘటనా స్థలానికి చేరుకొని యువకులు మృతిచెందినట్టుగా గుర్తించి మృతదేహాలను మహబూబాబాద్ ఏరియా వైద్యశాలకు తరలించారు. గ్రామానికి చెందిన వల్లపు వెంకన్న, పిచ్చమ్మకు ముగ్గురు కుమారులు. మృతుడు కుమారస్వామి చిన్నవాడు. కలిసిమెలిసి ఉండే ఇద్దరు మిత్రులు రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విశాల్ తండ్రి బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వెంపటి విశాల్

వల్లపు కుమారస్వామి

ప్రమాదానికి కారణమైన వాహనం ఇదే..

ఐదు క్వింటాళ్ల బియ్యం సీజ్

నెల్లికుదురు : అక్రమంగా తరలిస్తున్న ఐదు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గురువారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రమేశ్బాబు కథనం ప్రకారం... ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కుంచర రాజు, తమ్మడపల్లి పవన్, రమేశ్ పీడీఎస్ బియ్యాన్ని టాటాఏస్ వాహనంలో నెల్లికుదురు నుంచి ఇనుగుర్తి వైపు తరలిస్తున్నారు. మండల కేంద్రంలోని క్రాస్రోడ్డు వద్ద పోలీసులు వాహనాన్ని ఆపి, బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, వాహనాన్ని సీజ్ చేశారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చేప పిల్లలతో ఆర్థికాభివృద్ధి

కేసముద్రం : చేప పిల్లల పంపిణీతో ముదిరాజు కులస్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని 36 చెరువుల్లో వదిలేందుకు 6,66,900 చేపపిల్లలను మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ముదిరాజ్ సొసైటీ సభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో ఎంపీడీవో ఉదయశ్రీ, ఏవో వెంకన్న, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాస్, సభ్యులు పిచ్చయ్య, వేణు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

దంతాలపల్లి : వైద్యాధికారులు, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా ఎంసీహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్సీని ఆయన సందర్శించారు. వ్యాక్సినేషన్ గది, స్టోర్రూం, ఇన్ పేషెంట్, ప్రసూతి గదులను పరిశీలించారు. గర్భిణులు, బాలింతల వివరాలను ఆన్లైన్ చేసి సకాలంలో సేవలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, సూపర్వైజర్లు రాజు, సుజాత, మంగమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్సీలో ప్రసూతిగదిని పరిశీలిస్తున్న జిల్లా ఎంసీహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

*I, MUDIDE RAJITHA (New Name), previously called MUDIDE RAJITA (Old Name), and residing at H.No. 6-6-9/D, Saraswathi Nagar Road Number-3, Sai Nagar Colony, Gopalpur, Hanamkonda Mdl., Hanumakonda District-506009, T.G., India, and solemnly declare.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

దంతాలపల్లి: బ్యాంకులు అందిస్తున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని దంతాలపల్లి యూనియన్ బ్యాంకు శాఖ మేనేజర్ అజయ్ సూచించారు. గురువారం కుమ్మరికుంట్ల గ్రామంలో బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్న రుణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. మహిళా శక్తి సంక్షేమ పథకాలు, బ్యాంక్ లింకేజీ రుణాలు, శ్రీనిధి, సీఐఎఫ్, మహిళాభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ కుమార్సింగ్, ఫీల్డ్ ఆఫీసర్ రామేశ్వర్, సీసీ రమణమ్మ, వీవోఏలు చిల్లా నిరంజన్, మల్లేశ్, రమేశ్, చంద్రకళ పాల్గొన్నారు.

కుమ్మరికుంట్లలో మహిళలకు అవగాహన కలిపిస్తున్న బ్యాంకు మేనేజర్

చిట్టి గుండెకు ఆపరేషన్

చేయించిన మల్లెల రణధీర్

కొత్తగూడ, నవంబర్ 21 : చిన్నారికి గుండె ఆపరేషన్ చేయించి దాతృత్వాన్ని చాటుకున్నాడు కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్. మండల కేంద్రానికి చెందిన బాల్య స్వప్న కూతురు శైని అనే 11 నెలల పాపకు గుండెలో మూడు రంధ్రాలు ఉన్నాయని, ఆపరేషన్ చేయకపోతే పాప బతకదని డాక్టర్లు చెప్పడంతో తల్లిదండ్రులు దాతల సాయాన్ని అర్థించారు. ఈ క్రమంలో కొత్తగూడ మాజీ సర్పంచ్ రణధీర్ వైద్యులతో మాట్లాడి, పాప పరిస్థితిని సోషల్ మీడియాలో పోస్టు చేయగా, కొందరు దాతలు ముందుకొచ్చారు. మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె తనయుడు కుంజ సూర్య స్పందించి రణధీర్తో కలిసి అపోలో ఆస్పత్రికి వెళ్లి సోమవారం ఆపరేషన్ చేయించారు. ఈ సందర్భంగా తల్లి స్వప్న మాట్లాడుతూ.. పాప ఆపరేషన్కు సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 21 : జిల్లాలోని అప్గ్రేడ్ ఉన్నత పాఠశాలల్లో ప్రధాన సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు సంకా భద్రీనారాయణ అన్నారు. గురువారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఈవో రవీందర్రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించమని చెప్పడం జరిగిందని, వారికి ఇంత వరకు నిధులు అకౌంట్లో జమ కాలేదన్నారు. కేజీబీవీల్లో సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాల సతీశ్, బీ గీత, రాంజీ నాయక్, సుజాత, ఉమాదేవి, మోహన్ నాయక్, కౌసల్య, నారాజు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ

తొర్రూరు, నవంబర్ 21 : దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షురాలు శివరాత్రి సుగుణమ్మ తెలిపారు. మండల అధ్యక్షుడిగా కృష్ణ, ఉపాధ్యక్షులుగా చెవుల శైలజ, ప్రధాన కార్యదర్శిగా రజిత, సహాయ కార్యదర్శిగా లగం సుమలత, కోశాధికారిగా మల్లేశం, సహాయ కార్యదర్శిగా శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

సబ్సిడీపై చేపపిల్లల పంపిణీ

నెల్లికుదురు, : సబ్సిడీపై చేపపిల్లలను పంపిణీ చేసినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి బీ వీరన్న గురువారం తెలిపారు. మండలంలోని 11 గ్రామాల మత్స్యపారిశ్రామిక సంఘాలకు 5.16 లక్షల చేపపిల్లలను ఉచితంగా అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకుడు గుండ వెంకన్న, జిల్లా మత్స్యకారు సహకార సంఘం చీఫ్ప్రమోటర్ రమేశ్, సీనియర్ సహాయకులు శ్రీపతి, యాకూబ్, అలీ, విష్ణు, సురేశ్ పాల్గొన్నారు.

దూదేకుల కులస్తులను బీసీ'ఈ'లో చేర్చాలి

పెద్దవంగర : దూదేకుల కులస్తులను బీసీ-ఈ కోటాలో చేర్చాలని కోరుతూ గురువారం బీసీ కమిషన్ చైర్మన్ను హన్మకొండలో కలిసి దూదేకుల నూరు బాషా సంఘంలో వినతి పత్రం అందజేశారు. తొర్రూరు మైనార్టీ సంఘం నాయకుడు షేక్ అంకూస్, నాయకులు రహీమొద్దీన్, షేక్ జహీర్పాషా షేక్ మైభాష పాల్గొన్నారు.

పాకాల ఏటిలో మహిళ మృతదేహం

బయ్యారం, నవంబర్ 21 : బంజారతండా శివారులోని పాకాల ఏటిలో మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. స్థానికుల కథనం ప్రకారం... బంజారతండాకు చెందిన తేజావత్ సుక్కి (50) మతిస్థిమితం కోల్పోయి గ్రామంలో తిరుగుతున్నది. శుక్రవారం పాకాల ఏటిలో ఓ మహిళ మృతదేహం కొట్టుకొస్తుండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న వారు మృతదేహం సుక్కిగా గుర్తించారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏస్సై తెలిపారు.

క్షయ నిర్మూలనపై అవగాహన

మరిపెడ : మరిపెడ పీహెచ్సీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో క్షయనిర్ధారణ పరీక్షలు చేశారు.వైద్యాధికారి రవికుమార్ మాట్లాడుతూ.. 45 మంది నుంచి నమూనాలు సేకరించి జిల్లా వైద్యశాలకు పంపించినట్లు తెలిపారు. రెండు వారాలపాటు జ్వరం, దగ్గు ఉన్నట్లయితే పీహెచ్సీలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. సూపర్వైజర్స్ సుదర్శన్, ఆచార్యులు, సిబ్బంది అనిత, రవి, నర్సయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీని లాభాల్లోకి తీసుకురావాలి

మహబూబాబాద్రూరల్: ఆర్టీసీని లాభాల్లోకి తీసుకురావడానికి ఉద్యోగులు కృషి చేయాలని డిప్యూటీ ఆర్ఎం భానుకిరణ్ అన్నారు. గురువారం ఆయన జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోను సందర్శించారు. ప్రతిభ కబరిచిన డ్రైవర్లు, కండక్టర్లకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శివప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్

మహబూబాబాద్ రూరల్ : జిల్లాలో గ్రూప్-4 పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు గురువారం కలెక్టరేట్ మినీసమావేశ మందిరంలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఉంటుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. 71మంది అభ్యర్థులు ఎంపికయ్యారని, గురువారం రెవెన్యూ అధికారులు 61 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలిస్తారని తెలిపారు.

వంద శాతం ఉత్తీర్ణత తీసుకురావాలి

మహబూబాబాద్ రూరల్ : ఈ విద్యా సంవత్సరం పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు విద్యార్థులపై శ్రద్ధ పెట్టాలని డీఈవో రవీందర్రెడ్డి సూచించారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనం, పాఠశాల శుభ్రత, రికార్డ్లను పరిశీలించారు. ఉదయం, సాయంత్రం తరగతులు నిర్వహించి మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏఎంవో ఆజాద్ పాల్గొన్నారు.

కేసముద్రం ఎంపీడీవోగా క్రాంతి

కేసముద్రం: కేసముద్రం మండల ఎంపీడీవోగా క్రాంతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ జిల్లాలో పని చేసి, కేసముద్రానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన ఉదయ శ్రీ బదిలీపై వెళ్లారు.

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

కురవి, నవంబర్ 21 : తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటేందుకు సిద్ధంగా ఉండాలని సీపీఐ నాయకులు, కార్యకర్తలకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి విజయసారథి పిలుపునిచ్చారు. సీపీఐ డోర్నకల్ నియోజకవర్గ సమావేశం కురవి మండల కేంద్రంలో రమేశ్ అధ్యక్షతన గురువారం జరగగా, విజయ సారథి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వంద సంవత్సరాలు నిండబోతున్న ఏకైక పార్టీ సీపీఐ మాత్రమేనన్నారు. పార్టీ శత జయంతి ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించాలన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు నెల్లూరు నాగేశ్వరావు, కురవి, మరిపెడ, దంతాపల్లి, డోర్నకల్ మండల కార్యదర్శులు రాజన్న, బాలకృష్ణ, వెంకన్న, రమేశ్, పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

కేసముద్రం : పంటలకు గిట్టుబాటు ధర అందించి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎస్ఎస్ జిల్లా కార్యదర్శి ఆవుల కట్టయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం డీటీ ఎర్రయ్యకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రైతుభరోసా ఇవ్వకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. రుణమాఫీ రైతులందరికీ వర్తింపజేయాలని, కూలీలకు రూ.12వేలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పైండ్ల యాకయ్య, కందాల రంగన్న, జానకీరాములు, రాంప్రసాద్ పాల్గొన్నారు.

గ్యారెంటీలను అమలు చేయాలి

ఇనుగుర్తి, నవంబర్ 21 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ మాస్లైన్ ఆధ్వర్యంలో గురువారం డీటీ ఆకుల రవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు పైండ్ల యాకయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి, విస్మరించిందన్నారు. గ్యారెంటీలను అమలు చేయకుంటే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కందాల రంగయ్య, జానకీ రాములు, వెంకన్న పాల్గొన్నారు.

రేకులతండాలో ఉచిత వైద్య శిబిరం

కేసముద్రం: ధన్నసరి గ్రామ శివారు రేకులతండాలో జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో సంపూర్ణ సురక్షా కేంద్రం వారు గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోమలత, ఏఎన్ఎం రజిత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బీజేపీవి కార్మిక వ్యతిరేక విధానాలు

మహబూబాబాద్ రూరల్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాయలంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతులను ఇబ్బందిపెట్టే చట్టాలను తీసుకొచ్చి అనేక సమస్యలను సృష్టిస్తున్నదన్నారు. 26న పట్టణంలో కార్మిక సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, వీరన్న, భాస్కర్రెడ్డి, సుధాకర్, తాజ్పాషా, పాపయ్య పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని శివారు కాలనీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీ అజయ్సారథి అన్నారు. గురువారం పట్టణంలోని 27వ వార్డులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిధులను మంజూరు చేసి కాలనీలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు శ్రావణ్, అశోక్, ప్రవీణ్, రవీందర్, వికాస్ పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ

గంగారం, నవంబర్ 21 : టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీని గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో ఎన్నుకున్నారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సువర్ణపాక సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా చింత శ్రీనివాస్, వట్టం అనూష, కోశాధికారిగా బానోత్ వీరూలాల్, కార్యదర్శులు లలితాదేవి, ప్రశాంత్ ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శి వీరస్వామి సమక్షంలో కమిటీ ఎన్నికైన కమిటీని ప్రకటించారు.

బీసీ సంఘం జిల్లా కో ఆర్డినేటర్గా కృష్ణమూర్తి

మహబూబాబాద్ రూరల్ : జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కో ఆర్డినేటర్గా తెలంగాణ